www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 3 జులై 2023





గ్రీవెన్స్ డే రద్దు : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లలో అధికారులందరూ నిమగ్నమై ఉన్నందున ఈనెల 3న జరుగు గ్రీవెన్స్ డేను రద్దు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులందరూ గమనించి దూరప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం నిమిత్తం అర్జీలు ఇచ్చేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ కోరారు.

4న సిఎం పర్యటన

భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

పర్యటన ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్సీ రఘురాం



ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రఘురాం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 4న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్తూరు పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ రిశాంత్ రెడ్డి, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు యన్.రెడ్డెప్ప, చిత్తూరు శాసన సభ్యులు అరణి శ్రీనివాసులతో కలసి భద్రత ఏర్పాట్లు పై సమీక్షించారు. శనివారం సాయంత్రం స్థానిక మెసానికల్ గ్రౌండ్ స్పోర్ట్స్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లుపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కాన్వయ నందు వైద్య ఆరోగ్యశాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల, అంబులన్స్, ఏర్పాటు చేయాలన్నారు. ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీకి సంబంధించి హెలీప్యాడ్లలో, కాన్వయలో ఫైర్ వాహనాలను ఏర్పాటు చేయాలని, ఫుడ్ సేఫ్టీ, పోలీసు బందోబస్తు పటిష్టంగా ఉండాలని ఎస్పీకి సూచించారు. ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా కేంద్రంలో పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా మెసానికల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను పరిశీలించి అనంతరం ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన ఫారెస్ట్ ద్వారా గంగినేని చెరువు, చౌడేశ్వరి సర్కిల్ ద్వారా విజయ డెయిరీకి చేరుకొని అమూల్ డెయిరీని పరిశీలించి, ఆతర్వాత పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగ సభ, సభ దగ్గర ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను పరిశీలించారు. అనంతరం గుడిపాల మండలం, చీలాపల్లి వద్ద ఉన్న సీఎంసీ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను, 300 పడకల ఆసుపత్రికి నిర్వహించే భూమిపూజ కార్యక్రమంలో ఏర్పాట్లు పరిశీలించారు. కార్యక్రమంలో జేసి పి.శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీలు సుధాకర్, శ్రీలక్ష్మి, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈఓ ఎం.ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీఓ రేణుక, డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేణిగుంట ఎయిర్‌పోర్టులో

ముందస్తు భద్రతా ఏర్పాట్లు

ఎస్పీతో కలిసి సమీక్షించిన కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతిటౌన్, రేణిగుంట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 4వ తేదీన చిత్తూరు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అదేరోజు ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి 9.15 గంటలకు చేరుకుని అక్కడి నుండి 9.25 గంటలకు హెలికాప్టర్‌లో చిత్తూరు జిల్లాకు బయల్దేరి వెళ్లి అక్కడ వివిధ అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తిరిగి మధ్యాహ్నం 2.05 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 2.15 గంటలకు గన్నవరం తిరుగు ప్రయాణం కానున్నారని వారి భద్రత దష్ట్యా ఏఎస్‌ఎల్‌లో భాగంగా సంబంధిత అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, జెసి డికె.బాలాజీ, ఎస్పీ పరమేశ్వర రెడ్డితో కలిసి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు, అంబులన్స్, సేఫ్ రూమ్, ఫైర్ అధికారులు ఫైర్‌సేఫ్టీ చర్యలు, ఫుడ్‌సేఫ్టీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఎస్పి మాట్లాడుతూ బందోబస్తు పటిష్టంగా ఉండాలని పోలీసులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాళహస్తి రామారావు, ఏర్పోర్ట్ సిఎస్‌ఓ రాజశేఖర్‌రెడ్డి, డిప్యూటీ కమాండెంట్ కున్వర్ బహుదూర్, ఏఎస్పీలు కులశేఖర్, విమల కుమారి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, డిఎస్పీలు భవ్యశ్రీ, యశ్వంత్, రవీంద్రరెడ్డి, రుయా ఆస్పత్రి సూపర్డెంట్ రవి ప్రభు, స్విమ్స్ హాస్పిటల్ సీఎంఓ శివశంకర్, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి ఇన్స్పెక్టర్ రెడ్డప్ప రెడ్డి, రేణిగుంట తహసిల్దార్ ఉదయ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



రేణిగుంట ఎయిర్‌పోర్టులో భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

బర్డ్‌లో ప్రపంచస్థాయి వైద్యప్రమాణాలు

- భవిష్యత్తులో మరిన్ని జాతీయ సదస్సులు
- టీటీడీ జేఈవో సదాభార్గవి
- ముగిసిన ఆపరేటివ్ ఆర్థోప్లాస్టీ జాతీయసదస్సు



సదస్సులో మాట్లాడుతున్న జేఈవో సదాభార్గవి

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: బర్డ్ ఆసుపత్రిలో ప్రపంచస్థాయి వైద్యప్రమాణాలు అమలవుతున్నాయని టీటీడీ జేఈవో సదాభార్గవి చెప్పారు. ఆర్థోపెడిక్స్ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులు ఇక్కడికి విచ్చేసి మెరుగైన చికిత్సలు పొందాలని ఆమె కోరారు. తిరుపతిలోని గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో బర్డ్ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు జరిగిన జాతీయస్థాయి ఆర్థో ప్లాస్టీ సదస్సు ఆదివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఈవో మాట్లాడుతూ మోకీలు మార్పిడి, తుంటి మార్పిడికి సంబంధించి బర్డ్ ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్యసేవలు అందుతున్నాయన్నారు. ఎంపిక చేసిన 22మంది పేద రోగులకు క్లిష్టమైన సర్జరీలు చేసేందుకు దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన వైద్యులను పిలిపించి లైవ్‌లో ఆపరేషన్లు చేశారన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 200మంది యువ సర్జన్లు విచ్చేసి ఈ లైవ్ ఆపరేషన్లను చూసి సీనియర్ల వద్ద నుంచి తమ సందేహాలను నివత్తి చేసుకున్నారని వివరించారు. మూడురోజుల్లో 22 క్లిష్టమైన ఆపరేషన్లు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. చివరి రోజు 14ఏళ్ల బాలికకు మోకీలు మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్లను అభినందించారు. ఈసదస్సును చక్కగా నిర్వహించిన బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్పరెడ్డి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్ బందాన్ని జేఈవో అభినందించారు. ఆర్థోపెడిక్స్ లోని వివిధ విభాగాలకు సంబంధించి భవిష్యత్తులో మరిన్ని జాతీయ సదస్సులు నిర్వహించాలని కోరారు. ఇంత చక్కటి సదస్సును నిర్వహించేందుకు ఆమోదం తెలిపిన టీటీడీ చైర్మన్ శ్రీ వైవి.సుబ్బారెడ్డికి, ఈవో ఏవి.ధర్మారెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి అనేక మంది వైద్య నిపుణులు బర్డ్‌కు వచ్చి పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు. సదస్సులో పాల్గొన్న సర్జన్లు కూడా బర్డ్‌లో పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఇలా ఉచిత సేవ చేయడానికి ముందుకొచ్చే డాక్టర్లకు వసతి, రవాణా, భోజనం, తిరుమల స్వామివారి దర్శనం ఉచితంగా కల్పిస్తామని చెప్పారు. హిప్ రీప్లేస్ మెంట్ నిపుణులు, హైదరాబాద్ మెడికవర్ ఆసుపత్రి హెచ్‌ఓడి డాక్టర్ కష్ణ కిరణ్ మాట్లాడుతూ ఈ సదస్సులో యువ వైద్యులకు సందేహాలను నివత్తి చేయడం సంతోషకరమన్నారు. ఈసదస్సులో పాల్గొనే అవకాశం కల్పించినందుకు బర్డ్ ఆసుపత్రి యాజమాన్యానికి కతజ్ఞతలు తెలియజేశారు. ఇండియన్ ఆర్థోప్లాస్టీ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ రాజ్‌కుమార్ నటేషన్, ఏపీ ఆర్థోపెడిక్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ సునందకుమార్‌రెడ్డి, మెడికల్ కౌన్సిల్ అబ్జర్వర్ డాక్టర్ సుబ్బారెడ్డి, బర్డ్ వైద్యులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్, మెరిల్ సంస్థ ప్రతినిధి డాక్టర్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

డెయిరీ వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించిన కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా విజయ డైయిరీ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం ఉదయం నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ పర్యవేక్షించారు. డైయిరీ ఆవరణంలో శిలాఫలకం వద్ద టైల్స్ ఏర్పాటు, ప్లాట్ ఫామ్ నిర్మాణం, పరిసరాల వద్ద శుభ్రతా పనులను కమిషనర్ తనిఖీ చేశారు. భూమిపూజ కోసం చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. డైయిరీ లోపల ప్రాంతాలు శుభ్రం చేయడంపై నగరపాలక ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులకు సూచనలు ఇచ్చారు. పనులన్నీ సాయంత్రానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా సమస్యలపై సీఎంకు సిపిఎం బహిరంగ లేఖ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్తూరుకు విచ్చేయనున్న సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ జిల్లాలోని సమస్యలను సీఎం దష్టికి తీసుకుపోయేలా బహిరంగ లేఖను సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు విడుదల చేశారు. చిత్తూరు జిల్లాలో తక్షణం మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని, వేలాది మంది కార్మికులు ఉన్న జిల్లా కేంద్రంలో ఈఎస్‌ఐ ఆసుపత్రి వెంటనే ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉన్న గార్మెంట్స్, క్వారీ, ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం కనీసవేతనాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే చిత్తూరు కేంద్రానికి ఎన్టీఆర్ జలాశయం నుండి నీటిని సరఫరా చేసి ఆదుకోవాలని, మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే మూత పడిన పరిశ్రమలను పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చారు హామీని నిలబెట్టుకోవాలని కోరారు. జిల్లాలో ప్రభుత్వ భూములను తమ పార్టీ వారే కబ్జా చేస్తున్నారని వాటిని కాపాడాలన్నారు. అదేవిధంగా చిత్తూరు- తచ్చూరు ఎక్స్ప్రెస్ హైవేకిచ్చిన రైతుల భూములకు, నేషనల్ హైవే రోడ్లకు రైతుల భూములకు 2013 భూసేకరణ చట్టప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు. నగిరిలో ఉన్న పవర్ లూం కార్మికులకు విద్యుత్తు రేట్లు తగ్గించి కూలి గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలోని కార్మికులకు జిల్లా మొత్తం అన్నిచోట్ల పనులు కల్పించాలని, జిల్లాలో ఉన్న వేలాదిమంది జానపద వత్తి కళాకారులకు కాణిపాకం, బోయకొండ ఇతర ఆలయాల ఉత్సవాలలో భాగంగా కళాకారులకు కార్యక్రమాలు ఇచ్చి ఆదుకోవాలని, ప్రజలపై భారం గా ఉన్న విద్యుత్ చార్జీలను తగ్గించాలని, చిత్తూరు జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో అభివద్ధి పనులు చేపట్టాలని, విజయ డెయిరీని అమూల్ వారికి అప్పగించే క్రమంలో రైతుల డబ్బులు నుంచి ఏర్పాటు చేసుకున్న వీర రాఘవులు నాయుడు విగ్రహాన్ని యథాస్థానంలో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే గొర్రెల మేకల పెంపకందారుల సొసైటీలకు ఎలాంటి షరతులు లేని రుణాలు ఇవ్వాలని, జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. అన్ని గ్రామాల్లో స్మశానాలు ఏర్పాటు చేయాలని ఈ సమస్యలు పరిష్కారం చేయడానికి సరిపడా నిధులు కేటాయించాలని కోరుతూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

నూతన బోధనా పద్ధతులు ఆవశ్యకం: విసి భారతి



ప్రజాశక్తి - క్యాంపస్: నూతన జాతీయ విద్యావిధానంలో పాఠ్యప్రణాళికలు, నూతన బోధనా పద్ధతులు, సరికొత్త ఆవిష్కరణల ఆవశ్యకం అని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య డి. భారతి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య ప్రణాళిక మండలి సమావేశం 'భవిష్యత్తు బోధనలు.. ఉన్నత విద్యలో బోధనాపరమైన మార్పులు' అనే అంశంపై మేధావులు, ఉప కులపతులు, విద్యావేత్తల ప్రాథమిక స్థాయి సూచనలు, సలహాలు తీసుకునేందుకు ఈ సమావేశాన్ని కాకినాడలోని జేఎన్టీయూ కళాశాలలో ఏర్పాటు చేశారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య ప్రణాళిక మండలి ఐదవ సమావేశం రాష్ట్రంలోని వివిధ విశ్వ విద్యాలయాల ఉపకులపతులు, విద్యావేత్తల సమావేశాన్ని కాకినాడలో జేఎన్టీయూ కళాశాలలో ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజులపాటు జులై1, 2వ తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.భారతి ఉన్నత విద్యా మండలి ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయాల నిధుల సంఘం ఛైర్మన్ ఆచార్య ఎం.జగదీష్ కుమార్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కే.హేమచంద్రారెడ్డి హాజరయ్యారని వెల్లడించారు. ఈసమావేశంలో పలు బోధన, పరిశోధన అంశాలను గురించి, నూతన పాఠ్య ప్రణాళికలు, నూతన బోధనా పద్ధతులు, సరికొత్త ఆవిష్కరణలను గురించి, జాతీయ విద్యా విధానంలో సమూల మార్పుల గురించి, ఉపాధి అందించే కోర్సుల వివరాలు గురించి చర్చించడం జరిగిందన్నారు. రెండవ రోజులో భాగంగా జరిగిన టేబుల్ సమావేశంలో వివిధ యూనివర్సిటీల ఉపకులపతులు, అధికారులు పాల్గొన్నారు. ఉన్నత విద్యలో నాణ్యతాపరమైన బోధన, విద్యార్థులకి అవసరమైన నైపుణ్యాల గురించి, ఎలా పెంపొందించాలి అనే అంశం పైన చర్చగోష్టి జరిగింది. ఈసందర్భంగా వైస్‌ఛాన్సర్ ఆచార్య డి.భారతి మాట్లాడుతూ ఇండస్ట్రీస్‌కి అవసరమైన అంశాలు సిలబస్‌లో చేర్చటం, ట్రైనింగ్ ఇప్పిచ్చటం, వివిధ కంపెనీల తోటి ఎంఓయూలు వంటి అంశాలు గురించి సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.

తొలగించిన విగ్రహాలను తిరిగి ఏర్పాటు చేయండి

కమిషనర్, డిప్యూటీ మేయర్



విగ్రహాల ఏర్పాటుపై పరిశీలిస్తున్న కమిషనర్, డిప్యూటీ మేయర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి శ్రీనివాస సేతు నిర్మాణ పనుల్లో భాగంగా శ్రీనివాస సేతు ఏర్పాటు కోసం తొలగించిన ప్రతిఒక్క ప్రతిష్టాత్మక, మహనీయుల విగ్రహాలను తిరిగి పూర్తి అయిన శ్రీనివాససేతు క్రింద ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచనలు జారీ చేశారు. శ్రీనివాస సేతు తుది దశ పనుల్లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ముందరన్న ప్రాంతాన్ని ఆదివారం కమిషనర్, డిప్యూటీ మేయర్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. గతంలో ఈ ప్రాంతంలో ఎమ్మెస్ సుబ్బలక్ష్మి, తెలుగు తల్లి విగ్రహాలు అదేవిధంగా పూర్ణకుంభం ఉండేవని, శ్రీనివాస సేతు పనుల్లో భాగంగా వాటిని భద్రంగా తొలగించి భద్రపరచడం జరిగిందని, శ్రీనివాససేతు పనులు పూర్తి అయిన వెంటనే ఆయా విగ్రహాలను ఏఏ స్థలాలలో ఉంచాలో పరిశీలించి తగుజాగ్రత్తలతో వాటిని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా యాత్రీకులు ఎక్కువగా తిరిగే ఈ ప్రాంత పరిసరాలు శుభ్రంగా ఉండడంతో బాటు, ఆకర్షణీయంగా వుండేలా రూపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, కార్పొరేటర్ లడ్డు భాస్కర్ పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జిపై విజయవంతంగా శ్రీనివాససేతు గెడ్డెర్ల ఏర్పాటు

తిరుపతి శ్రీనివాససేతు తుది దశ పనుల్లో భాగంగ రామానుజ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్‌స్టాండ్‌ను కలుపుతూ రైల్వేలైన్‌పై రెండు మార్గాలను కలుపుతూ నిర్మిస్తున్న బ్రిడ్జ్ పనుల్లో ఐరన్ గెడ్డెర్లను అమర్చే ప్రకియలో భాగంగా ఆదివారం ఉదయం రెండు గెడ్డర్లను విజయవంతంగా ఏర్పాటు చేయడం జరిగింది. గెడ్డెర్ల అమరిక పనులను నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, రైల్వే అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు దగ్గరుండి పర్యవేక్షించినారు. ఈసందర్భంగా కమిషనర్, డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రైల్వేలైన్‌పై ఉన్న శ్రీనివాస సేతు బ్రిడ్జ్‌ను కలిపే కీలక ప్రకియలో అతిభారీ ఆరు ఐరన్ గెడ్డెర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ముఖ్యమైన రైల్వే బ్రిడ్జ్ కేంద్రీకత స్థానంపై ఆదివారం ప్రదానమైన రెండు అతిపెద్ద ఐరన్ గెడ్డెర్లను అధికారులు విజయవంతంగా అమర్చడం జరిగిందన్నారు. మరో నాలుగు గెడ్డెర్లు అమర్చితే ఈస్థానంలో పనులు పూర్తి అవుతాయని, ఆ పనులు కూడా రైల్వేవారి సహకారంతో మరో పదిహేను రోజుల్లో పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, కార్పొరేటర్ లడ్డు భాస్కర్, తిరుపతి రైల్వే స్టేషన్ అధికారులు కుప్పాల సత్యనారాయణ, కష్ణ, సుబ్బారావు, ఆప్కాన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు కనీస వేతనం రూ.500 ఇవ్వాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య



ప్రజాశక్తి- పలమనేరు: బీడీ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు బీడీ యజమానులు అతితక్కువ వేతనాలు ఇచ్చి తమ లాభాలను పెంచుకొంటున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చైతన్య విమర్శించారు. అందులో భాగంగా పట్టణంలో బీడీ కార్మికులతో పలమనేరు పట్టణ సిఐటియు అధ్యక్షులు గిరిధర్‌గుప్తా ఆధర్వంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గం పలమనేరు, బైరెడ్డిపల్లి, వి.కోట ప్రాంతాల్లోని గ్రామాల్లో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన బీడీ యజమానులు కాంట్రాక్టు ద్వారా బీడీలు తయారు చేయించుకొని కార్మికులకు వెయ్యిబీడీలు చుట్టడానికి కేవలం రూ.200 నుండి 240ల వరకు ఇస్తూ తమ లాభాలను పెంచుకొంటూ కార్మికులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వెయ్యి బీడీలు చుట్టడానికి ఆకు, పొగాకు, దారం బీడీ కార్మిక చట్టం ప్రకారం ఇవ్వకుండా కార్మికులకు ఇచ్చే కూలిలో కోత విధిస్తున్నారని తెలిపారు. ప్రతి రోజు బీడీ కార్మికుడు రూ.50లను నష్టపోతున్నారని తెలిపారు. కార్మిక శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని చెప్పారు. బీడీ కార్మిక సంక్షేమ నిధి చట్టం ప్రకారం బీడీ కార్మికునికి ఫొటో అతికించిన గుర్తింపు కార్డు ఇవ్వాల్సి ఉన్నప్పటికి సంబంధిత అధికారులు కార్మికుల పట్ల దయ లేకుండా ఉన్నారని విమర్శించారు. అతితక్కువ వేతనాలతో బతకలేక ఇతర పనులకు బీడీకార్మికులు వెళ్తున్నారని యాజమానులు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పలమనేరు, సాకేఊరు, దేవదొడ్డి, కష్ణాపురం, నెల్లిపట్ల, తీర్థం తదితర గ్రామాల్లోని బీడీ కార్మికుల సమావేశాల్లో పాల్గొని బీడీ కార్మికులు ఐక్యంగా ఉండి తమ వత్తిపర కష్టాలను పోగొట్టుకోవాలని సీఐటీయూ కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్మికశాఖ అధికారులు, బీడికార్మిక సంక్షేమ నిధి చట్ట అధికారులు, బీడీ హాస్పిటల్ అధికారులు వెంటనే బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. బీడీ కార్మికులు, కెవిపిఎస్ నాయకులు సుబ్రహ్మణ్యం సంజయ్ పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులు పుస్తకాలకే పరిమితం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి పిలుపు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రాజ్యాంగం కల్పించిన హక్కులు కేవలం పుస్తకాలకే పరిమితమైందని, ఆచరణలో అమలు కావడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలో మూడు రోజులు పాటు జరిగే తిరుపతి జిల్లా సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులను ఆదివారం హరినాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలు మైనారిటీలపై దాడులు పెరిగాయన్నారు. ఊపా చట్టం పేరుతో దేశంలో అక్రమ కేసులు బానాయిస్తున్నారని, అరాచకంగా ఏకపక్షంగా జైల్లో పెడుతున్నారని పేర్కొన్నారు. పత్రికలు కూడా స్వతంత్రంగా నడుపుకునే పరిస్థితి లేదన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కను సైగలతో కేసులు బానాయిస్తున్నరని, రచయితలు, సామాజిక రుగ్మతలను రూపు మాపడానికి ప్రయత్నిస్తున్న రచయితలపై కేసులు బనాయించడం దారుణం అన్నారు. అభ్యుదయవాదులపై జరుగుతున్న దాడులను ప్రశ్నిస్తే జైళ్లపాలు చేస్తున్నారని, దేశంలో ప్రకటించకనే అత్యవసర పరిస్థితి కొనసాగుతోంది అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీని చంపిన గాడ్సే నీ కీర్తిస్తూ పాఠ్యాంశాలను తీసుకురావడం, మనుధర్మ శాస్త్రంను ప్రజలలోకి తీసుకురావడమే అన్నారు. పత్రికలు, మీడియా సైతం కార్పొరేట్ కనుసన్నల్లోకి వెళ్ళిపోయిందని విమర్శించారు. ప్రపంచంలోనే ఎక్కువ సోషల్ మీడియా భారత దేశం వాడు తోందని, దీనిని కూడా తమ గుప్పిట్లో వుంచు కోవాలి అని బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాల్ని ప్రజలలోకి న్విస్తతంగా తీసుకుపోయేందుకు పత్రికాస్వేచ్ఛనీ హరించి వేస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రతిపక్షాలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఈ తరుణంలో వామపక్ష భావజాలం పెరగాల్సిన అవసరం ఉందని, ఈ లాంటి శిక్షణాతరగతులు మరిన్ని జరగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, కేవై రాజా, తదితరులు పాల్గొన్నారు.



రైతుల్ని మోసం చేసిన ర్యాంపు సీజ్



ర్యాంపును సీజ్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మామిడి రైతులను ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యల్లో భాగంగా తోతాపురి మామిడి పంటకు గిట్టుబాటు దిశగా ఒక కేజీ తోతాపురి మామిడి కనీస ధర రూ.12, రవాణా ఛార్జీ నిమిత్తం ఒక రూపాయి మొత్తం రూ.13లుగా నిర్ణయించి అమలు చేయడం జరిగింది. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ గురువారం వెల్లడించారు. రైతులు మామిడి గుజ్జు పరిశ్రమలకు సరఫరా చేసినప్పుడు పరిశ్రమల వారు చెల్లించే మొత్తంనే ర్యాంపు, మండీ యజమానులు కూడా చెల్లించాలని కలెక్టర్ ఇది వరకే తెలిపారు. ధరల్లో ఎటువంటి వ్యత్యాసం ఉన్నా కఠిన చర్యలు తప్పవని మరో మారు హెచ్చరించారు. ఈ విషయంలో రైతులకు ఎటువంటి నష్టం జరిగిన ర్యాంపుల వద్ద ఉన్న అధికారులు, మండల రెవెన్యూ అధికారికి సంబంధింత ఉద్యానవన అధికారికి ఫిర్యాదు చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. ఈ ఉత్తర్వుల అమలు తీరుని పరిశీలించేందుకు రెవెన్యూ లీగల్ మెట్రాలజీ శాఖల సమన్వయంతో జిల్లా యంత్రాంగం తనిఖీలు చేపట్టింది. ఇందులో భాగంగా చిత్తూరు గంగాసాగరం వద్ద గల శ్రీరామ ఫ్రూట్స్ ర్యాంపును రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రైతులను మోసం చేస్తూ ర్యాంపు యజమానులు తక్కువ ధరను చెల్లించడం గుర్తించిన చిత్తూరు తహశీల్దార్ కిరణ్ ర్యాంపును సీజ్ చేయడంతో పాటు లారీని స్వాధీనం చేసుకున్నారు.


వెంగమ్మను మార్చడం వెనుక ఆంతర్యం ఏమిటి?

ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: దీర్ఘకాలం పాటు స్విమ్స్ మహిళా డైరెక్టర్‌గా పనిచేసిన డాక్టర్ భూమా వెంగమ్మను టిటిడి యాజమాన్యం మార్చడం వెనక ఆంతర్యం ఏమిటని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.సాయి లక్ష్మి టిటిడి యాజమాన్యాన్ని ఆదివారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. మహిళ అయి ఉండి అనేక ఆటంకాలు ఎదుర్కొంటూ స్విమ్స్‌ను ప్రజలకు ఉపయోగపడేట్టుగా తీర్చిదిద్దారని వెంగమ్మను ప్రశంసించారు. కరోనా సమయంలో ఆమె ఎంతో గట్టిగా పనిచేశారని అనేకమంది ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలకమైన పాత్రను పోషించారని వివరించారు. ఆమెతో పాటు డాక్టర్లు, సిబ్బంది చేసిన కషి స్విమ్స్ ప్రతిష్టను పెంచిందని గుర్తు చేశారన్నారు. అన్ని రకాలుగా అండగా నిలిచి అభివద్ధి చేయాల్సిన టిటిడి యాజమాన్యం ఏకపక్షంగా వ్యవహరించడం సమంజసం కాదని విమర్శించారు. 80 శాతం కేసులు ఆరోగ్యశ్రీ కేసు కావటం, ప్రభుత్వంపై భారం పెంచడం, స్విమ్స్‌ను ఆదాయ వనరుగా మార్చలేదన్న కారణం వెరసి టీటీడీ, ప్రభుత్వ పెద్దలకు ఆగ్రహం కలిగించాయని ఆరోపించారు. స్విమ్స్ లాంటి వైద్యసంస్థను ఆదాయ వనరుగా చూడటం అసమంజసమని ఈ కారణాలతో వెంగమ్మను బయటికి పంపడం దారుణమని విమర్శించారు. కారణాలు ఏమైనప్పటికీ పాలకమండలిలో చర్చించి నిర్ణయాన్ని గోప్యంగా ఉంచి, హఠాత్తుగా జెఈవో సదాభార్గవి డైరెక్టర్ బాధ్యతల్ని చేపట్టి అవమానకరమైన రీతిలో వెంగమ్మను బయటకు పంపారని దీనిని ఐద్వా తిరుపతి జిల్లా కమిటీ ఖండిస్తున్నదని పేర్కొన్నారు. దీర్ఘకాలం పాటు సంస్థకు సేవలందించిన వారిపట్ల, అందులోనూ మహిళల పట్ల వ్యవహరించే తీరు ఇదేనా అని ప్రశ్నించారు. తక్షణమే పాలకమండలి నిర్ణయాన్ని రద్దుచేసి మళ్లీ తిరిగి సిమ్స్ డైరెక్టర్‌గా డాక్టర్ వెంగమ్మను కొనసాగించాలని ఐద్వా డిమాండ్ చేస్తుందన్నారు.


ఏపీలో బిఆర్‌ఎస్‌కు సంపూర్ణ సహకారం

వెలమ సంఘం అధ్యక్షులు గోపాల్ నాయుడు



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఉమ్మడి చిత్తూరు జిల్లా వెలమసంక్షేమ సంఘం అధ్యక్షులు గోపాల్ నాయుడుతో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్కాట్ కష్ణప్రసాద్ తిరుపతి పెద్దకాపు లేఔట్‌లోని వెలమ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గోపాల్ నాయుడు మాట్లాడుతూ దేశంలో కెసిఆర్ నాయకత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పార్టీ బలోపేతాని పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. బిఆర్‌ఎస్ నేత ఆర్కాట్ కష్ణప్రసాద్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ రాయలసీమలో బలోపేతాని అన్ని కులసంఘాల మద్దతు కావాలని, బంగారు ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పార్టీ ముందుకు వెళ్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆర్కాట్ కష్ణప్రసాద్, కల్లూరు బాలసుబ్రమణ్యం, ఎగ్జిక్యూటివ్ సభ్యులు గోపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమర్‌నాథరెడ్డి జన్మదిన వేడుకలు


పలమనేరు

ప్రజాశక్తి-పలమనేరు: మాజీ మంత్రి ఎన్.అమర్‌నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను పలమనేరులో అత్యంత వైభవంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వినూత్న కార్యక్రమాలను చేపట్టి పార్టీ నాయకులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గం నుంచే గాక ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. ఉదయం టిటిడి, కాణిపాక ఆలయాలను చెందిన అర్చకులు అమర్‌నాథ్ రెడ్డి దంపతులను వేదాశీర్వచనాలతో దీవించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా అభిమానులు పెద్ద ఎత్తున ఆయన్ను సన్మానించి పూల మాలలు, ఫ్లవర్ బొకేలను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అరటి చెట్టుపై ఆయిల్ పెయింటింగ్‌తో అమరనాథ్ రెడ్డి బొమ్మ చిత్రీకరణ, ఏటీఎం సర్కిల్‌లో ఏర్పాటు చేసిన భారీ కటౌట్‌కు పాలాభిషేకం, 1116 టెంకాయలను కొట్టడం, భారీ పూల గజమాల, గజ పూల మాల, 64 ఉల్లిగడ్డలు (200 కేజీల) భారీ కేక్ ఏర్పాటు, అమర్నాథ్ రెడ్డి పేరు మీదుగా కంపోజ్ చేసిన కొత్త పాట లాంచ్, 500 జామ మొక్కల పంపిణీ, పట్టణంలో భారీ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అమర్నాథరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ రెడ్డి.. అభిమానులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు కష్టపడ్డ ఫలితమే ఉంటున్నారు. భవిష్యత్తులో కష్టపడి పనిచేసే కార్యకర్తల రుణం తీర్చుకుంటానన్నారు. గత నాలుగు సంవత్సరాలలో జరిగిన ఇబ్బందులను పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఒక కంట కనిపెడుతూనే ఉన్నారని అధికారంలోకి రాగానే పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని నియోజకవర్గ అభివృద్ధికి తప్పకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పలమనేరు అర్బన్, రూరల్, బైరెడ్డిపల్లి, గంగవరం, పెద్దపంజాణి, వి. కోట మండలాల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మాజీ మంత్రివర్యులు, టిడిపి నేత అమర్‌నాథరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కేకును కట్ చేసి ఆనందోత్సాహాలు చేసుకున్నారు. ప్రజా సేవే పరమావధిగా భావించే వ్యక్తి మా నాయకుడు కావడం మా అదృష్టం, మంచితనానికి మారుపేరైన మీరు తలచే ప్రతి పని దిగ్విజయం కావాలని మీ నాయకత్వంలో మేము సైతం నడుస్తూ మీ ఆశయ సాధనకు నిరంతరం కషి చేస్తామని మండల టిడిపి అధ్యక్షులు ఆనంద్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహాల నడుమ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గంగాధర నెల్లూరు: మాజీ మంత్రి అమర్‌నాథ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం గంగాధర నెల్లూరు మండలానికి చెందిన జిల్లా టిడిపి తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి దేవపత్ని ధనంజయ నాయుడు, పార్లమెంట్ ఐటిడిపి ఉపాధ్యక్షుడు మహేష్ నాయుడు, క్లస్టర్ ఇన్చార్జ్ శివప్రసాద్ పలమనేరుకు వెళ్లి ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు స్వామిదాస్, పార్లమెంట్ అధికార ప్రతినిధి కోదండ రెడ్డి, జీడీ నెల్లూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నియాజ్ అలీ, ఆనందబాబు, ఉదయ్ కుమార్‌లతోపాటు పలువురు పాల్గొని శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

వెదురుకుప్పం: మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ, క్లస్టర్ ఇన్చార్జ్ మోహన్ మురళి ఆదివారం పలమనేరులోని అమర్‌నాథ్ రెడ్డి ఇంటికి ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు ఉన్నారు.


పెద్దపంజాణి

5 టన్నుల కూరగాయల వితరణ



ప్రజాశక్తి-పలమనేరు: శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఆడిమాసం పౌర్ణమి సోమవారం పురస్కరించుకొని శాకాంబరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవకుడు పలమనేరు కాపు పల్లి రవీంద్రారెడ్డి బందం శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక ఆలయానికి అవసరమైన ఐదు టన్నుల కూరగాయలను బెంగళూరు కేఆర్ పురం మార్కెట్ నుంచి దాతల సహాయ సహకారాలతో ఉచితంగా దేవాలయానికి కూరగాయలను తెచ్చి ఆలయానికి అందించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి మిత్ర బందం బెంగళూరుకు వెళ్లి కూరగాయలను సమీకరించుకుని రావడానికి ఎంతో సహాయ సహకారాలు అందించారని ఈ సందర్భంగా వారు తెలిపారు.కార్యక్రమంలో మోహన్ రెడ్డి, బాబు, సోమశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విలేకరి కుటుంబానికి పరామర్శ



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: నియోజకవర్గ ఐ న్యూస్ ఛానల్ విలేకరి ఎంజేటర్ తండ్రి మునస్వామి గతవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మునస్వామి మృతి చెందిన రోజు విదేశాల్లో ఉండటంతో ఆదివారం గంగాధర నెల్లూరులో విలేఖరి ఎంజేటర్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పలువురు టిడిపి నేతలతో కలిసి గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్ పరామర్శించారు. అనంతరం థామస్ మాట్లాడుతూ మునస్వామి క్రమశిక్షణ కలిగిన టీడీపీ కార్యకర్తగా పనిచేశారని, ఆయన ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. మునస్వామి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ టిడిపి కో ఆర్డినేటర్ భీమనేని చిట్టిబాబు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు స్వామి దాస్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, కార్వేటినగరం మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

మామిడి వ్యర్థాలను తొలగించాలి



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: జాతీయ రహదారి పక్కన మామిడి వ్యర్థాలను వ్యాపారస్తులు, రైతులు నిల్వ ఉంచుతున్నారు. మామిడి ధరలు పతనమవుతుండటంతో, మామిడికి సోకిన రోగాల వలన వాటిని వ్యాపారస్తులు ట్రేడింగ్ పేరుతో ఏర్పరిచి వాటిని తిరిగి రైతులకు అప్పగించడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో మామిడి కాయలను జాతీయ రహదారి పక్కలో కుప్పలుగా పోసి వెళ్ళిపోతున్నారు. దీంతో అవి కుళ్ళి దుర్వాసన వ్యాపిస్తుంది. ఇకనైనా సంబంధిత అధికారులు మామిడి వ్యర్థాలను జాతీయ రహదారి పక్కలో నిల్వ ఉంచకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

'ప్రతిఒక్కరూ భగవద్గీత పఠనం చేయాలి'



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠనం చేయాలని ప్రబోధ సేవా సమితి మండల అధ్యక్షులు ధనంజయ అన్నారు. ఆదివారం మండలంలోని 170 గొల్లపల్లి గ్రామాల్లోని భగవద్గీత ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాభారత యుద్ధంలో అర్జునునికి శ్రీకష్ణుడు బోధించిన సారాంశంలో గీతోపదేశాన్ని ప్రతి ఒక్కరూ పఠించాలని అందులో గురువు గుణాతీతుడు, రూపవర్జితుడు. గుణముల మలినం లేదు అలాగే రూపంలేదు కాబట్టి గురు అన్నారు. గుంద్రం అను పదము నుంచి పుట్టిన పదమే గురువు అని ఆదిమధ్యాంత రహితుడైన పరమాత్మ భూమి పై భగవంతుడు (శ్రీకష్ణుడు) గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటామన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి బంగారు పాళ్యం2 కమిటీ అధ్యక్షులు ధనుంజయ, మునిరత్నం, సరళదేవి, కిట్టు, రోహిత, విమలమ్మ, నాగమ్మ, శాంతమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

తులసినాథం నాయుడుకు బిరుదు



ప్రజాశక్తి-పలమనేరు: తెలుగు సాహిత్య సాంస్కృతిక వారధి తులసినాథం నాయుడుకు పలమనేరు సాహిత్య సంఘాలు ఈనెల 9వ తేదీన పౌర సన్మానం, తెలుగు భాషా సేవా రత్న బిరుదు ప్రదానం చేయనున్నట్లు పలమనేరు రచయితల సంఘం అధ్యక్షులు పలమనేరు బాలాజీ, గౌరవ అధ్యక్షులు ఆర్ మాధవ్, సమన్వయకర్త డి.కుమారస్వామి రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో ఆదివారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కళామందిర ప్రథమ వార్షికోత్సవం ఈనెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు గంగవరం సాయి గార్డెన్ సిటీలో నిర్వహించనున్నారని, ఈ సందర్భంగా తెలుగు భాషా సాహిత్య సంస్కృతులకు నిరంతర సేవ చేస్తున్న పి.తులసినాథం నాయుడుకు అన్ని సాహిత్య సాంస్కృతిక సంస్థలు పౌర సన్మానం చేసి తెలుగు భాషా సేవా రత్న పురస్కారం ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. రూ.30 లక్షల విలువైన స్థలంలో రూ.25 లక్షల భవనాన్ని నిర్మించి మొత్తం రూ.55 లక్షల విలువైన కళా మందిరాన్ని పలమనేరు ప్రజల సాహిత్య సాంస్కృతిక కళా కార్యక్రమాలకు సొంత డబ్బులతో నిర్మించడం మామూలు విషయం కాదు. ఇంతటి సేవా నిరతి కలిగిన తెలుగు భాషా ప్రేమికులు, ఉత్తమ ఉపాధ్యాయులు పి.తులసినాథం నాయుడు, పుష్ప దంపతులు. వీరు చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో(కీలపట్ల, నల్లగుట్లపల్లి) ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. వీరి అజరామర కృషికి నిదర్శనం సంవత్సర కాలంలో కళామందిరంలో నిర్వహించిన సుమారు 75 గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. పలమనేరులో కళామందిరం నిర్మించాలని అనుకున్నప్పటికీ స్థల కేటాయింపు జరిపినప్పటికీ నిధులు కేటాయించకపోవడంతో ఆగిపోయిన కళామందిరం నిర్మాణాన్ని తులసినాథం నాయుడు దంపతులు వారి సొంత స్థలంలో సొంత నిధులతో నిర్మాణాన్ని చేపట్టి ఈనెల 9వ తేదీకి ఒక సంవత్సరం అవుతుందని తెలిపారు. కావున తెలుగు సాహిత్య భాషాభిమానులు, కవులు, రచయితలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి



ప్రజాశక్తి-పెనుమూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటన విజయవంతం చేయాలని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు మహాసముద్రం దయాసాగర్ రెడ్డి కోరారు. ఆదివారం పెనుమూరులో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్ప పాదయాత్రలో భాగంగా 2018 జనవరి 9వ తేదీన పెనుమూరు బహిరంగ సభలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే మూసిన విజయ డెయిరీని తీయిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఈ నెల 4వ తేదీ చిత్తూరులో ఆ హామీ నిలబెట్టుకుంటున్నాడని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జడ్పిటిసి సభ్యులు జి దొరస్వామి యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కారేటి గోవిందరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి కంచర్ల చక్రవర్తి నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు దూది శంకర్, మండల బలిజ సంఘం అధ్యక్షులు కొర్ర సుధాకర్ పాల్గొన్నారు.

పాలసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పిటిసి సభ్యుడు అన్బలగన్, మండల కన్వీనర్ తులసి యాదవ్ తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ, సర్పంచ్ అయ్యప్ప, భాస్కర్ రెడ్డి లిల్లీ ఆధ్వర్యంలో కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సుందరరాజు, ఇందిరమ్మ, చంద్రశేఖర్ రాజు, పుత్తూరు కేశవరెడ్డి, సుబ్రహ్మణ్య రెడ్డి, సుమన్, సుబ్రహ్మణ్య రాజు, అరుణ్, చిన్నపయాన్, రవి, శరవణ తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా అగ్నిగుండ ప్రవేశం



ప్రజాశక్తి-కార్వేటినగరం: స్థానికంగా వెలసిన శ్రీద్రౌపది సమేత ధర్మరాజులస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం అగ్నిగుండ ప్రవేశంతో వైభవంగా ముగిసింది. ఈ క్రమంలో భాగంగా ఆలయ ఆవరణాలను విద్యుత్తు దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు కర్పూర హారతులు పట్టారు. అదేవిధంగా మహిళలు అమ్మవారికి పొంగళ్ళు వండి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం కంకణాలు ధరించిన భక్తులు కుమారగిరి సమీపంలోని స్కంధపుష్కరిణి వద్ద ఏర్పాటు చేసిన పవిత్ర గంగాజలంతో స్నానమాచరించి పసుపు వస్త్రాలు ధరించి చేతిలో వేపాకులు పట్టి అమ్మవారితో పాటు ఊరేగింపుగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండం వద్దకు చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి అర్చకులు అగ్గితో వడిబాల కట్టి అమ్మవారి విగ్రహం అగ్నిగుండంలో ప్రవేశించగా భక్తులు కూడా ఆమెతో పాటే అగ్ని గుండంలో దిగారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు, తమినాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ఆవరణ కిటకిటలాడింది. అగ్నిగుండ ప్రవేశానికి బలిజ కులస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ కృష్ణగిరి, పుట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పోకల సోమనాధ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, ఉపాధ్యక్షుడు శివప్రకాష్, కోశాధికారి బాబురెడ్డి, ఉప కోశాధికారి క్రిష్ణయాదవ్, భర్తులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వేపగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983లో చదివి 40 సంవత్సరాలు పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థులు కలిసి ఆదివారం ఆత్మీయ సమ్మేళన ఏర్పాటు చేశారు. బస్సులో పూర్వ విద్యార్థులు 22 మంది వేపగుంట స్కూల్ నుంచి విహారయాత్రకు వెళ్లారు. ప్రతి సంవత్సరం జులై ఒకటో తేదీన అందరూ కలుసుకోవాలని.. మంచి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవి నాయుడు, సుదర్శనం, భాస్కర్, శంకునాథం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దుర్యోధన వధ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లంలో నిర్వహిస్తున్న మహాభారత ఉత్సవాల్లో ఆఖరి రోజైన ఆదివారం ప్రదర్శించిన దుర్యోధన వధ ఘట్టం ప్రేక్షకుల మనసును కట్టిపడేసింది. భీమ, దుర్యోధనల పాత్రదారులు ప్రదర్శించిన తీరు అద్భుతంగా ఉందని కళాకారులు చెబుతున్నారు. 11 రోజుల పాటు జరిగిన మహాభారత యుద్ధంలో కౌరవుల రారాజు తన 99 మంది సోదరులను, భీష్మ, ద్రోణ, అశ్వద్ధామ, కర్ణ, శకుని వంటి యోధులను, 11 అక్షౌహిణీల సైన్యాన్ని పోగొట్టుకుని, చివరికి ఏకాకై పాండవుల చేతిలో చావు తప్పదని భయపడి జలస్తంభన విద్యతో గంగ మడుగులో దాగాడు. అభిమన్య వంటి పుత్రులను, ఏడు అక్షౌహిణుల సైన్యాన్ని కురుక్షేత్ర యుద్ధంలో పోగొట్టుకుని దీనికంతటికీ కారణమైన దుర్యోధనుని వధించడానికి సమావేశమయ్యారు. శ్రీకష్ణుడి దివ్య దష్టితో దుర్యోధనుడు దాగి ఉన్న గంగమడుగు దగ్గరికి వెళ్లి, దుర్యోధనుని పిలిచి భీముడితో యుద్ధం చేయించి గదతో దుర్యోధన తొడపైన కొట్టి సంహరించారు. ఈ యుద్ధ సన్నివేశాలను దుర్యోధనుడు, భీమసేనుడుగా ఎంతో చక్కగా ప్రదర్శించారు. రసవత్తంగా సాగిన భీమ దుర్యోధన యుద్ధంలో దుర్యోధన సంహరించి, దుర్యోధనుని రక్తంతో ద్రౌపతి కురులకు పూసి ముడి వేయటం, ధర్మరాజుకు పట్టాభిషేకం నిర్వహించటం, కురుక్షేత్ర యుద్ధంలో అసువులు బాసిన ఇరుపక్షాలవారికి పిండ ప్రదానం చేయటం స్వర్గారోహణ వంటి ఘట్టాలను హరికథ భాగవతారిని పీలేరు నాగరత్న చక్కగా ప్రేక్షకులకు వీనుల విందుగా ఆలపించారు. రాత్రి భక్తి భావంతో పెద్ద సంఖ్యలో కంకణదారులై భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. గోవింద నామాలతో ఆ ప్రాంతం మారుమోగింది. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ దుర్యోధన వధ కార్యక్రమానికి ఉభయదారులుగా బోడ్డిరెడ్డి నరేష్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


వెదురుకుప్పం

పాలసముద్రం: మండలంలోని కృష్ణ జమ్మాపురం గ్రామంలో వెలసిన ద్రౌపది స్వామి మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన గజాయుద్ధం, దుర్యోధన వధ ఘట్టాలు రసవత్తరంగా సాగాయి. వెంకటేశ్వర నాట్య బందంలో భీమసేనుడుగా గంగాధరం, దుర్యోధన మునిరత్నం వేషధారలతో కురుక్షేత్ర యుద్ధం ముగింపులో సర్వం కోల్పోయిన దుర్యోధనుడు అస్త్ర శాశ్వతం చేసి దొంగలు తపస్సుకి వెళ్ళాడు, భీమసేనుడు దొంగలు తపస్సు చేస్తున్న దుర్యోధనుని తీసుకెళ్ళుటకు పోయినప్పుడు గంగ దారి వదలలేదు. అప్పుడు దేవుడు నాకు, దుర్యోధనుడికి అవ్వ నాకు దారి వదులు గదాయంతో బెదిరించి దుర్యోధన రెచ్చగొట్టి యుద్ధానికి ప్రవేశించే సన్నివేశం ప్రజలను ఆకట్టుకుంది. దుర్యోధనుడిని వధ చేసే సన్నివేశాన్ని కళాకారులు రక్తికట్టించారు.



పాలసముద్రం

ప్రతిభ చాటిన సదుం విద్యార్థి



ప్రజాశక్తి-సోమల: దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా బి.టెక్ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (బిట్స్ పిలాని) నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో ప్రతిభ చాటి సాత్విక్ రెడ్డి సీటు సంపాదించుకున్నట్టు తల్లిదండ్రులు మోహన్ కుమార్ రెడ్డి, సరళ ఆదివారం తెలిపారు. అదేవిధంగా జేఈఈ మెయిన్స్‌లో 99.1 పర్సంటేజ్‌తో ప్రముఖ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాలేజ్‌లో బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ కోర్స్ అడ్మిషన్ పొందినట్లు వారు తెలిపారు. కాగా సాత్విక్ రెడ్డి తల్లిదండ్రులు ఇరువురు ఉపాధ్యాయ వత్తిలో కొనసాగుతున్నారు. తమ కుమారుడు ప్రతిభ చాటడంపై వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పలువురు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సాత్విక్ రెడ్డిని అభినందించారు.

సీకే బాలాజీ సేవలు శ్లాఘనీయం



ప్రజాశక్తి-పలమనేరు: ఏపీఎన్జీవో పలమనేరు సంఘంలో కార్యదర్శిగా వైద్య శాఖ ఉద్యోగి సీకే బాలాజీ చేసిన సేవలు వెలకట్టలేనివని పలమనేరు తాలూకా ఏపీ ఎన్జీఓ అధ్యక్షులు కె ఆనందబాబు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీఓ హోంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో పలువురు వక్తలు సీకే బాలాజీ సేవలను కొనియాడారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో, కర్నూలు వరదలు, ఉద్యోగ సంఘాల పోరాట కార్యక్రమాల్లో ఆయన చొరవ అభినందనీయం అన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర ఎన్నికల్లో గ్రామ సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన హరి, జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రమణలను కూడా ఈ సమావేశంలో సన్మానించారు. కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్ళై, జిల్లా ఎన్జీఓ సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, శ్రీపురం సీతారామయ్య, లక్ష్మీపతి, గుణ శేఖర్, సన్నీ రాజు, బిందు, నారాయణ, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల ప్రజా పరిషత్ బైరెడ్డిపల్లిలో సాధారణ సర్వసభ్య సమావేశం నేడు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, ఎంపీపీ ఎం రెడ్డప్ప ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సభకు వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరై ప్రజల ద్వారా మీ వద్దకు వచ్చిన సమస్యలపై సమావేశంలో తెలియజేసి ఈ సభను జయప్రదం చేయాలని వారు తెలియజేశారు.

శివకుమార్‌కు ఘన సన్మానం



ప్రజాశక్తి-పలమనేరు: పట్టణ వాసి, యువ జర్నలిస్టు కంగుంది శివకుమార్‌కు బాపట్లలో జరిగిన 9వ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమైక్య మహాసభలో ఉత్తమ పురస్కారం ఆదివారం తీసుకున్నారు. నూతనంగా చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమైక్య చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా ఎంపికై పలు ఉత్తేజ భరితమైన కార్యక్రమాల్లో పాల్గొంటూ సమస్త అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ ముందుకెళ్తున్న శివ కుమార్‌ను ఏపీడబ్ల్యూజేఎస్ జాతీయ అధ్యక్షులు రామకృష్ణ ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో జర్నలిజంపై, జర్నలిజం హక్కులపై పోరాటం చేసే కషి, సామర్థ్యం శివకుమార్‌లో ఉందని కొనియాడారు. ఇదే క్రమంలో ఉపాధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ యువత జర్నలిజంపై అవగాహనతో ముందుకు రావాలని తెలుపుతూ ఏపీడబ్ల్యూజేఎస్ మహాసభలు జిల్లాల వారీగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీడబ్ల్యూజె సభ్యులు పాల్గొన్నారు.

ప్రగతి సేవా సంస్థ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని ధర్మరాజుల దేవస్థానం ఎదురుగా గత మూడు నెలలుగా ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్విరామంగా చలివేంద్రం నిర్వహించి ఎండలు తగ్గుముఖం పడుతున్న దృష్ట్యా ఆదివారం చలివేంద్రం నిలుపుదల చేస్తున్నామని అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల పాటు నిర్విరామంగా చలివేంద్రం నిర్వహణకు సహకరించిన కొండూరు సుబ్రమణ్యంరాజు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతిఒక్కరూ సేవా దక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. భవిష్యత్‌లో సంస్థ ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పూడి విజయ కుమార్, కొండూరు శ్రీహరి, సంస్థ సభ్యులు శ్రీనివాసులు, రామ్మోహన్ రావు, రవి కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

22 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గత కొన్ని రోజులుగా చిత్తూరు, తవణంపల్లి, బంగారుపాళ్యం మండలాలు, చుట్టు పక్కల ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్-డివిజన్ శ్రీనివాస మూర్తి పర్యవేక్షణలో, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో తవణంపల్లి పీఎస్ ఎస్ఐ సుధాకర్ రెడ్డి, సిబ్బంది సహితంగా ఆదివారం తవణంపల్లి మండలం, పట్నం గ్రామ సమీపంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద యాదమరి మండలం గుట్టక్రింద హరిజనవాడ గ్రామానికి చెందిన శివరాజ్ కుమారుడు సి గోవింద రాజ్ (29)ని అరెస్టు చేసి, అతని వద్ద ఉన్న 1 మోటార్ సైకిల్‌ను, అతను ఇచ్చిన వాంగ్మూలం మేరకు వివిధ ప్రాంతాలలో దొంగలించిన వివిధ కంపెనీలకు చెందిన మరో 21 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

మారనున్న సమీకరణాలు



ప్రజాశక్తి-బాలాయపల్లి: వెంకటగిరి వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని వెంకటగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్, బాలాయపల్లి మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెందోటి మధుసూదన్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడంతో బాలాయపల్లి మండలంలో రాజకీయ సమీకరణాలు మారనున్నాయా అనే ప్రచారం జోరందుకుంది. వెందోటి గతంలో నేదురుమల్లి కుటుంబానికి ముఖ్య అనుచరుడుగా ఉంటూ మండలంలో తిరుగులేని నాయకుడుగా వ్యవహరించేవారు. మండలం కాదు.. నియోజక వర్గంలో తిరుగులేని నాయకుడుగా ఉన్నారు. 2004 నుంచి 2014 వరకు ఎదురులేని నేతగా ప్రజల్లో ఉండిపోయారు. వారి సతీమణి వెందోటి సౌజన్య రెడ్డి 2006 నుంచి 2011 వరకు ఎంపీపీగా పనిచేశారు. ఇక 2014లో రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడంతో రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. రెండు రోజుల క్రితం నేదురుమల్లి బంగళాకు వెళ్లి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని కలవడంతో రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారనే ఊహాగానాలకు ఊతమిచ్చినట్లయింది. మండలంలోని రాజకీయాలు ఎలాంటి మలుపు తిరుగుతాయోనని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

మందులు అవసరం లేకుండానే మధుమేహ నియంత్రణ

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: మందులు అవసరం లేకనే మధుమేహాన్ని నియంత్రించుకోవడం సాధ్యమని డాక్టర్ అనూష తెలిపారు. డైనమిక్ ఫౌండేషన్ సహకారంతో వరదయ్యపాలెంలోని ఆయుష్మాన్ క్లినిక్‌లో ఆదివారం మధుమేహం-ప్రమాదాలు, జాగ్రత్తలు అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె ప్రసంగిస్తూ ఆహారపు అలవాట్లను సరిచేసుకుంటే చాలావరకు టైప్-2 మధుమేహాన్ని నియంత్రించుకోవచ్చని సూచించారు. మధుమేహాన్ని అదుపు చేసే యంత్రాంగం మన శరీరంలో అంతర్గతంగా ఉందన్నారు. యంత్రాంగంలో కీలక భూమిక పోషిస్తున్న ఇన్సులిన్ లైక్ గ్రోత్ హార్మోన్ (ఐ.ఎల్.జి.హెచ్)ను యాక్టివేట్ చేసుకోవడంతోమ మనం మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చన్నారు. మందుల మోతాదును పెంచడం కన్నా సహజమైన పద్ధతులతోనే నియంత్రించుకోవచ్చని తెలిపారు. వారానికోసారి ఉపవాసం ఉండటం, నడక, ఇతర వ్యాయామాలు, యోగా సాధన చేయడం, రోజూ 8 గంటలు హాయిగా నిద్రపోవడం లాంటి అలవాట్లు మేలు చేస్తాయని తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, సూర్యుడు ఉదయించే సమయం నుండి, అస్తమించే సమయంలోపే ఆహారం ముగించడం లాంటివి మధుమేహ నియంత్రణకు తోడ్పడుతాయన్నారు. కార్యక్రమంలో డైనమిక్ ప్రతినిధులు బాలకృష్ణ, నాగప్రసాద్, గోపి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మండలంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శ్రీ సరస్వతి మాత సాంఘిక సేవ సమాజం సౌజన్యంతో ఆదివారం డీఈవో డాక్టర్ శేఖర్ ఆధ్వర్యంలో బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలు, భవిత పాఠశాలలకు కావాల్సిన విద్యా, వస్తు సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. అలాగే నారాయణవనం, నగరి మండలాల్లోని పాఠశాలలకు విద్యాసామగ్రి అందించారు. కార్యక్రమంలో డీవైఈవో రఘురామయ్య, విశ్రాంత ఎంఈవో యుగంధర్‌రాజు, ఎంఈవో తిరుమలరాజు, బాలసుబ్రమణ్యం, సభ్యులు మాడా ప్రసాద్, పార్థసారథి, వినోద్ బాబు, కే.ఎస్.ప్రసాద్, బాబు, బాలసుబ్రమణ్యం, అమర్నాథ్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పి.వి సుబ్రమణ్యం, రామకష్ణమ రాజు వెంకటరత్నం, మురళీ, సుబ్రమణ్యం, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

